1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రెండో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడుగా పనిచేసి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తల కృషి కారణంగా రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఇది ప్రజా ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.



సీఎం ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతున్న ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి తిరుమలగిరి సాగర్ మండలం నుండి కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, దేపావత్ శివాజీ నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్,దేవుజా నాయక్, బాలాజీ నాయక్, సైదా నాయక్, జాను నాయక్, దస్రు నాయక్,కిచ్యా నాయక్, వెంకటేష్ నాయక్, బాలు నాయక్, నాగ నాయక్, మునినాయక్, తదితరులు తరలివెళ్లారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

మిచౌంగ్ తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికోరారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో సిపియం మునుగోడు నియోజకవర్గ స్థాయిసమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి, చండూరు,మునుగోడు మండలాల బాధ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకేసారి 18 సెంటిమీటర్లకు పైగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా నష్టపోయారని.వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లోని అనేక మండలాల్లో టమాట, వంగ, బీర, బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురౌతున్నారని ఆయన అన్నారు. కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడిందిని. అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లిందిని వారు అన్నారు. కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000లు చెల్లించాలిని వారు ప్రభుత్వాన్ని కోరారు.. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు



ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మునుగోడు మండల కమిటీ సభ్యులువేముల లింగస్వామి, యాస రాణి శ్రీను, సాగర్ల మల్లేష్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



వీరజవాన్లకు విరాళాల సేకరణ

- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా యుద్ధంలో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయర్థము ఆర్థికముగా సహాయం చేయుటకు పతాక దినోత్సవ నిధికి విరాళాల సేకరణను జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్సిసి, స్కౌట్స్, మాజీ సైనికులు, ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు ఫ్లాగ్‌డే స్టిక్కర్ అందించి కలెక్టర్ నుండి సాయుధ దళాల పతాక నిధికి విరాళం సేకరించారు. స్థానికసంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, ఇతర అధికారులకు, వాణిజ్య సంస్థల నుండి విరాళాలు సేకరించారు. ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ దేశమంతటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటు న్నట్లు తెలిపారు. మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన నాటినుండి యుద్ధములో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయర్థము ఆర్థికముగా సహాయం చేయుటకు రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఆధ్వర్యములో లో పతాక దినోత్సవ నిధిని ఏర్పాటు చేసినట్లు, జిల్లా స్థాయి లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యములో ఈ నిధికి సాయుధ దళాల పతాక దినోత్సవము రోజు నుండి ప్రజల వద్ద నుండి విరాళాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈనిధి ద్వారా మాజీ సైనికులకు, మాజిసైనిక వితంతువులకు వారిపైన ఆధారపడిన వారికి అనేక సంక్షేమ కార్యక్రమములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది శివ,నర్సింహ, అంజద్, హషిం,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీ పట్ల రూ.50 వేల బహుమతి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ నియోజకవర్గంలోని మూడు మండలాలలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో అత్యధిక మెజార్టీ వచ్చింది. ఈ సందర్భంగా గురువారం నల్గొండలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి తన సొంతంగా రూ.50 వేలను బహుమతిగా జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య చేతుల మీదుగా ఆ గ్రామ పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయడంతో గుండ్లపల్లి గ్రామంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జె.కె రాజుతో పాటు పలువురి కాంగ్రెస్ నాయకులకు రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎంపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని తెలిపారు. గుండ్లపల్లిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అత్యధిక మెజార్టీ రావడంతో బహుమతిగా నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి తన సొంతగా రూ.50 వేలు బహుమతిగా ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సహదేవ్, మాజీ సర్పంచ్ పనస శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేగట్టె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అర్ధవంతమైన బోధన చేయాలి

- జిల్లా విద్యాధికారి భిక్షపతి

నవతెలంగాణ-దామరచర్ల

ఉపాధ్యాయులు నిరంతర సమగ్ర మూల్యాంకనం ఆధారంగా తరగతి వారీగా సబ్జెక్టుల వారిగా బోధన సామర్థ్యాల ఆధారంగా అర్థవంతమైన తరగతి బోధన చేయాలని జిల్లా విద్యాధికారి భిక్షపతి అన్నారు. దామరచర్ల జెడ్పి పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు తొలిమెట్టు ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయుల ఉన్నతి సమీక్షా సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్ష ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ను ప్రతి ఉపాధ్యాయుడు డౌన్లోడ్ చేసుకోని విద్యార్థి వారిగా, ప్రారంభ పరీక్ష గ్రేడ్లు అప్లోడ్ చేసి ప్రతి నెల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రగతిని యాప్ నందు నమోదు చేయాలని, ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో సమగ్రంగా నైపుణ్యాలు పొంది ఏ గ్రేడ్ లో వచ్చే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మండల స్థాయిలోని జిల్లా స్థాయిలోను రాష్ట్రస్థాయిలో పరిశీలన బృందాలను ఏర్పాటు చేశామని పరిశీలన అంశాలను కూడా యాప్‌లో నమోదుచేసి అందుబాటులో ఉంచుతారని బోధన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యు డిఐఎస్ఈ నందు విద్యార్థుల నమోదు భౌతిక వసతులు అప్డేట్ చేయాలని యు డేస్ ప్రమాణికంగానే యూనిఫాం, ఉపాధ్యాయ పోస్టులు, మధ్యాహ్న భోజనం ఇతర మౌలిక వసతులు ప్రభుత్వం ద్వారా సమకూర్చబడతాయని తెలిపారు. విద్యార్థుల నమోదు పెంచడం, నమోదైన విద్యార్థులు అందరూ ప్రతి రోజు పాఠశాలకు హాజరవడం ఉపాధ్యాయుల ప్రథమ బాధ్యతని ప్రభుత్వ పాఠశాలల మనుగడకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఉన్నతి కార్యక్రమంలో ఆంగ్లం సులభంగా బోధించుటకు అనేక మెలుకువలను ఉపాధ్యాయులకు వివరించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, నోడల్ అధికారి కేతావత్ సైదానాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పోల గాని పిచ్చయ్య, రిసోర్స్ పర్సన్లు సైదిరెడ్డి, బైరం బాలరాజు, మధుకర్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారాల పట్ల సంబరాలు

- క్యాంపు కార్యాలయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయడంతో నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. బుధవారం కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణలో కెసిఆర్ నిరంకుశ పాలన సాగించాడని విమర్శించారు.ఈ ఎన్నికల్లో దొరల పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు.ప్రజలంతా కేసిఆర్ నిరంకుశ, నియంత పాలనను తరిమికొట్టారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల ప్రజలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సకల జనులందరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. నల్లగొండ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని 54,332 వేల మెజార్టీతో గెలిపించడం హర్ష నియమన్నారు. నల్లగొండలో ఒక్క రోడ్డు వేసి మొత్తం అభివృద్ధి జరిగిందని చెప్పిన నాయకులకు ఈ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. 20 ఏళ్ల దరిద్రం వదిలిందని మాట్లాడిన నాయకున్ని ప్రజలు ఇంటికి సాగనంపారని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదన్నారు. ఇప్పటికైనా తన అహంకారం, నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖలీల్,సమద్ ,ఇబ్రహీం,



కరుణాకర్ రెడ్డి, ఇంతియాజ్, జూలకంటి శ్రీనివాస్, నాయకులు నల్లగొండ అశోక్, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇంతియాజ్ హుస్సేన్, అఫ్జల్ ఖాన్, గుండెబోయిన వెంకన్న, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, బాబా, అనిల్, వీర బ్రహ్మానంద రెడ్డి, శ్రీకాంత్, ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, లలిత, లింగమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌గా కందుకూరి వెంకటేశ్వర్లు

- వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన రమణాచారి
- పట్టణ ప్రగతిపై తనదైన ముద్ర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ మున్సిపల్ నూతన కమిషనర్‌గా కందుకూరి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ మున్సిపల్ కమిషనర్ గా ఇంతకాలం పని చేసిన డాక్టర్ కె.వి.రమణ చారి వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేశారు. దీంతో రమణ చారి స్థానంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన విధుల్లో చేరారు. రెండు సంవత్సరాల క్రితం నల్లగొండకు అప్పటి సీఎం కెసిఆర్ రావడంతో నల్లగొండ పట్టణంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టి ప్రత్యేకంగా రమణాచారికి పోస్టింగ్ ఇచ్చారు. 2022 జనవరి 5వ తేదీన బాధ్యతల స్వీకరించిన కే.వి.రమణ చారి పట్టణంలో సుమారు 1400 కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి వాటిని మంజూరు చేయడంతో పాటు దాదాపు పనులన్నీ పూర్తి చేయించారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనుల్లో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను పూర్తి చేయించారు. నల్లగొండ పట్టణ ప్రగతిపై ఆయన తనదైన ముద్ర వేశారు.

మంత్రిని సన్మానించిన డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ప్రమాణస్వీకారంలో మండల కేంద్రానికి చెందిన డిసిసిబి డైరెక్టర్ మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలసి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకట్ రెడ్డికి సాల్వతో సన్మానం చేసి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగం చూసి మంత్రి పదవి తృణపాయంగా వదిలేసి రాష్ట్ర ఏర్పాటు కావాలని పోరాటం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలని కుట్రతో కేసీఆర్ ఎన్ని ప్రయత్నాలు చేసిన నల్లగొండ ప్రజలు వెంకట్ రెడ్డి పక్షాన నిలబడి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ కు గుణపాఠం చెప్పే విధంగా 56 వేల మెజార్టీ తో వెంకట్ రెడ్డిని గెలిపించుకున్నారని అన్నారు . గత పది సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాపై పక్షపాతం చూపించిన అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఆరోపించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాష్ట్ర మంత్రి నేతృత్వంలో నల్లగొండ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి కానుందని ధీమా వ్యక్తం చేశారు.

సీఎంఆర్ టార్గెట్ పూర్తిచేసి ఎఫ్‌సీఐకి అందించాలి

- ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ద్వారా పర్యవేక్షించాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్సిఐ కి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. గురువారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం 2022-23 సీజన్లో ఇచ్చిన ధాన్యాన్ని ఇంకా కొన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేయలేదని, వారంతా వెంటనే సీఎంఆర్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వానాకాలం పూర్తి చేసిన మిల్లర్ లు యాసంగి 2022-23 సిఎంఆర్ డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్ఫోర్స్మెంట్ టీం ల ద్వారా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, భద్రాద్రి, వెంకటేశ్వర్లు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



వివాహిత దారుణ హత్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులో బసిరెడ్డిపల్లికి వెళ్లే దారి పక్కన సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన గుర్తు తెలియని వివాహిత, హిందూ మహిళను గుర్తుతెలియని దుండగులు రాళ్లతో, ఇతర ఆయుధాలతో తలపై కొట్టి చంపారు. తిప్పర్తి ఎస్ఐ నకిరేకంటి ధర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతురాలు పసుపు రంగు పంజాబీ టాప్, నలుపు రంగు ప్యాంటీ, నలుపు రంగు చుణ్ణీ, కాళ్ళకు వెండి పట్టీలు,వెండి మెట్టెలు ధరించి ఉంది. చనిపోయిన మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 8712670181 నెంబర్ కు తెలపాలని, లేదా శాలిగౌరారం సిఐ 8712670146 కు సమాచారం ఇవ్వాలని తిప్పర్తి ఎస్ఐ తెలిపారు.

నూతన మంత్రి వర్గానికి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సామెల్

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధినేత రేవంత్ రెడ్డి పాటు నూతనంగా ప్రమాణ స్వీకరణ మంత్రి వర్గానికి చేసిన తుంగతుర్తి శాసనసభ సభ్యుడు మందుల సామెల్ గురువారం ఒక ప్రకటనలో హార్దిక శుభాకాంక్షలు తెలిపారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం రాష్ట్ర ప్రజలు తీర్చుకొని నియంత , కుటుంబ పాలనకు స్వస్తి చెప్పి ప్రజా పాలనలో ఏర్పాటు చేసి ఇందిరా రాజ్యం ఆశిస్తూ అధిక మెజార్టీతో గెలిపించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో తాను భాగస్వామిని అయ్యి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమగ్రాభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేస్తామన్నారు.

మంత్రి వర్గం ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ కరుణశ్రీ గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధినేత రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గం కు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఎన్నిక పట్ల స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తుంగతుర్తి శాసనసభ సభ్యుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మందుల సామెల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

త్వరలో మరో ఎన్నికల నగారా నోటిఫికేషన్!

- సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు
- జిల్లాలో 475గ్రామ పంచాయతీలు, 4,322 వార్డులు
- పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు
- ఫిబ్రవరి 1న ముగియనున్న సర్పంచ్ పదవీ కాలం
- ఏర్పాట్లలో అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా వ్యాప్తంగా మరోసారి ఎన్నికల సందడి షురూ కాబోతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు త్వరలో నగారా మోగనుంది. ఈ మేరకు డిసెంబర్ చివరి లేక జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ వెలువడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. నిన్నమొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలతో హడావుడిగా కొనసాగిన గ్రామాలు ఇప్పుడు 'పంచాయతీ' పోరుకు సిద్ధం కాబోతున్నాయి. అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభం అయినట్లు తెలుస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ల కు ఉత్తర్వులు వెళ్లాయి. సర్పంచ్ ఎన్నికలు 2019 జనవరి లో మూడు దశల్లో జరిగాయి. గ్రామాల్లో ఫిబ్రవరి 1 నాటికి సర్పంచ్ సహా కొత్త కార్యవర్గం నియమించబడ్డారు. వీరి పదవీ కాలం ఫిబ్రవరి 1 తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం.. ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలు ప్రకటించాల్సి ఉంటుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ప్రచారాల వేడి తగ్గలేదు. ఈ క్రమంలోనే పంచాయతీ పోరుకు నగారా ఎప్పుడు మోగుతుందా అని ప్రజలు, ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా పోటీ చేసే అభ్యర్థులు తీసుకుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సెక్రటరీ అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఇందులో భాగంగా ఎన్నికల్లో పాల్గొనడానికి అవ సరమైన సిబ్బంది వివరాలను ఈ నెల 30 లోపు పంపించాలని ఆదేశించింది.ఎన్నికల రిటర్నింగ్ అధికారుల, పోలింగ్ అధికారుల నియామకం, విధుల్లో పాల్గొనబోతున్న సిబ్బందికి శిక్షణ ఇవ్వడం లాంటి కార్యక్రమాలు ప్రారంభించేందుకు కలెక్టర్లకు ఎన్నికల సంఘం సూచించినట్లు తెలుస్తోంది.గతంలో సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు 10 సంవత్సరాలకు వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం 2019లో చట్టం చేసింది. గత ఏడాది రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది.

31 వరకు టీపోల్లో సమాచారం

పంచాయితీ ఎన్నికల కోసం కావాల్సిన అధికా రులు, సిబ్బంది వివరాలను టీ పోల్లో నిక్షిప్తం చేయాల్సి ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్త యినందున ఎన్నికల కోసం పని చేసిన పీఓలు, ఏపీఓలతో పాటు ఇతర సిబ్బంది వివరాలను ఈ నెల 31లోపు టీపోల్ సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేయ నున్నారు.

వార్డుకో పోలింగ్ స్టేషన్...

సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి వార్డుకో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ స్టేషన్లో 200 మంది లోపు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్ను నియ మించనున్నారు. 201 నుంచి 400 మంది ఓట ర్లుంటే ఒక ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 ఓటర్లుంటే ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండనున్నారు.

జిల్లాలో 475గ్రామ పంచాయతీలు, 4,322 వార్డులు,

జిల్లాలోని 475 పంచాయతీలకు 4322 వార్డుల్లో ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇందుకు గాను జిల్లాలోని గ్రామ పంచాయతీలో 650 కంటే ఎక్కువ ఓటర్లుంటే రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోని 475 పంచాయతీల ఎన్నికల కోసం జిల్లాలో సుమారు 9,500 మంది సిబ్బంది అవసరం కానున్నారు. ఎన్నికలు మూడు దశల్లో జరుగనున్నాయి. మొదటి దశలో పనిచేసిన సిబ్బంది.. మూడో దశలో కూడా విధుల్లో ఉంటారు.


పాత రిజర్వేషన్ ప్రకారమే...

సర్పంచ్ ఎన్నికలు పాత రిజర్వేషన్ ప్రకారమే జరుగనున్నాయి. రిజర్వేషన్లు 10 ఏండ్ల వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఈసారి కూడా అదే అమలులో ఉంటుంది. ఇక ఓటరు జాబితాలో కూడా పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా రూపొందించారు. అయితే సర్పంచ్ ఎన్ని కల నేపథ్యంలో కొత్త ఓటర్ల కలయిక, పాత ఓటర్ల తొలగింపు ప్రక్రియ కూడా ఉండనుంది.

పార్టీల మధ్య మరోమారు పోరు

అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీలో విజయభేరీ మ్రోగించిన కాంగ్రెస్ పార్టీ జోష్ లో ఉంది. ఈ క్రమంలో ఆ పార్టీ జిల్లాలోని 475 స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. కాగా ఒక స్థానంతో సరిపుచ్చుకున్న బి.ఆర్.యస్ పార్టీ మాత్రం ఓటమి భారం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఈ దశలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధపడాలంటే ఆ పార్టీకి కొంత స్టెమినా అవసరం ఉంది.ఆయా నియోజకవర్గాలలో అభ్యర్థులు, నాయకులు ఓటమికి గల కారణాలను పోస్టుమార్టం చేస్తూ పంచాయతీ ఎన్నికల కోసం కార్యకర్తలను సిద్ధం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బి.ఆర్.యస్ పార్టీల మధ్య మరోమారు "మినీ అసెంబ్లీ" పోరు ప్రారంభం కానున్నది.

నేడు దర్గా ఉర్సు



- మతసామరసని ప్రత్యేక హజ్రత్ కాజా నసీరుద్దీన్ బాబా దర్గా
- 8న ఉర్సు ఉత్సవం, 9న దీపారాధన కార్యక్రమం

నవతెలంగాణ-అర్వపల్లి

నేడు మండల కేంద్రంలోని రెండు కిలోమీటర్ల దూరంలో పెద్దగుట్ట వద్ద వెలిసిన హజరత్ ఖాజా నజీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు ఈనెల 8,9 తేదీల్లో రెండు రోజులపాటు ప్రారంభం కానున్నాయి . ఈ దర్గా హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతిక. వోక్స్బోర్డ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ననిర్వహించనున్నారు. సాంప్రదాయం ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గంధం ఊరేగింపును రాత్రి కవాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీపారాధన కార్యక్రమం జరుగుతుంది. నీవు సంవత్సరాలకు దర్గాను అత్యంత సుందరంగా విద్యుత్కాంతులతో రంగులతో అలంకార నిర్వహించారు. ప్రతి సంవత్సరంముస్లిం మాసం ప్రకారం. ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా వోక్స్ బోర్డ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లను నిర్వహించారు. దర్గా చరిత్ర ఇది పెద్దగుట్ట వద్ద ప్రశాంత వాతావరణంలో ప్రతి శుక్రవారం భక్తులతో కళకళలాడుతుంది. సుమారు 700 సంవత్సరాల పైగా కాకతీయ కాలంలో వెలిసిన రాజులు కట్టించిన దర్గాయిదని చరిత్రకారులు చెబుతున్నారు. అయితే ఈ దర్గాను 1984 సంవత్సరంకు దర్గా మొత్తం కంపచెట్లతో నిండిపోయింది దర్గాను స్థానికపూర్ స్టేషన్లో పనిచేసిన హమీద కానిస్టేబుల్ కలలో కల్పించారని దర్గాను బాగు చేయించానని ఆగుపించడంతో స్థానికుల సహాయంతో దర్గా వద్ద వెలిసిన కంప చెట్లను పూర్తిగా తొలగించి బాగు చేశారు. దర్గా వద్ద కు ఆ రోజు నుండి ఉర్సు ఉత్సవాలను నిర్వాహన భంగ స్థానిక పోలీస్ స్టేషన్లను గంధను తీసుకెళ్లాడు ఆనాటి నుండి నేటి వరకు గంధమును సాంప్రదాయ పద్ధతిగా పోలీస్ స్టేషన్ నుండి తీసుకువెళ్తారు. గంధమును ముస్లింల పోలీస్ స్టేషన్లో ప్రార్థన నిర్వహించి హిందూ ముస్లింల ఐక్యత ర్యాలీగా గంధము దర్గా వద్దకు తీసుకువెళ్తారు. అందులో భాగంగా నేడు పోలీస్ స్టేషన్ నుండి తీసుకెళ్లి దర్గా ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం దర్గా వద్ద కావాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ప్రతి శుక్ర సోమవారంలో ప్రజల సందర్శించుకుంటారు దర్గా ఉరుస ఉత్సవంలో కాకుండా ప్రతి శుక్ర , సోమవారంలో తమ మొక్కులను తీర్చే దైవంగా మండలంలోని కాక జిల్లాలోని నలుమూలల నుండి సందర్శించుకుని దర్గవాద రాత్రి వేళలో నిద్ర చేస్తారు రోగాలు మాయం అవుతానని ప్రజల నమ్మకం ప్రజలకు ఎంతో మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. రోగాల నుండి భారీ బాధపడే వారు కూడా దర్శించుకోవడం ఇక్కడే ప్రతి సోమ శుక్రవారం లో నిద్ర చేస్తారు. ఇదే ప్రతీక హిందూ ముస్లింలకు ఐక్యతకు నిదర్శనం.

ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హోంశాఖ కేటాయించడం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన నలమాధ ఉత్తం కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ కేటాయించడం పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో పలువురు వర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. గత ఐదుసార్లు ఎమ్మెల్యే గాను కాంగ్రెస్ హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి గాను టీపీసీసీ అధ్యక్షుడు గాను ఒక పర్యాయం పార్లమెంటు సభ్యుడు గాను మరి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగాను ఘన విజయం సాధించాడు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్‌నగర్‌లో రోడ్లు కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరు చేయించాడు అంతేకాకుండా లిప్ట పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశారు. సీఎం రేవంత్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో కీలక శాఖ లభించడంతో హుజూర్‌నగర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతారని పలువురు మేధావులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ హోం మంత్రిగా శాఖను ఆయన కేటాయించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు.



పాలకీడు : తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మాత్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డిని బెట్టే తండా సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్, మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్దిసేపటికే రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖ ను కేటాయించిన విషయం విధితమే. దీంతో కొద్దిసేపటికే హైదరాబాద్ లోని హోటల్ తాజ్ కృష్ణ లో కలిసి అభినందనలు తెలిపి సన్మానించినట్లు వివరించారు. కార్యక్రమంలో పాలక వీడు మండల కాంగ్రెస్ నాయకులు నీమా నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ...

ఆహ్వానం పలుకుతున్న సమస్యలు

- గ్రామాలకు పాకిన గంజాయి
- వంద పడకల ఆసుపత్రి
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్
- మినీ ట్యాంక్ బండ్

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ నియోజకవర్గం పలు సమస్యలు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ఆహ్వానం పలుకుతున్నాయి. ముఖ్యంగా వంద పడకల ఆసుపత్రి గత పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కాలేదు పేపర్లకు మాత్రమే పరిమితమైంది తప్ప పనులు మాత్రం మొదలు కాలేదు. నియోజకవర్గం 65 నెంబర్ జాతీయ రహదారిపై ఉండటం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 24 గంటల వైద్యం వైద్యులు సదుపాయాలు లేక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. కరోనా సమయంలో కూడా నియోజకవర్గ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు కావున కచ్చితంగా వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయాలని సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తోపుడుబండ్లు, పూల దుకాణాలు, మటన్ మార్కెట్ , కూరగాయల మార్కెట్ వీటన్నిటిని కలిపి ఒక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేద్దామని పట్టణంలోని పశువుల సంతలో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు అది ఆదిలోనే అంతమైంది, నిర్మాణానికి తీసుకువచ్చిన సువ్వలు శిథిలావస్థకు చేరాయి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎప్పుడు నిర్మాణం అవుతుందా అని పట్టణ ప్రజలు వేచి చూస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. కోదాడ పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ గా పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా పెద్ద చెరువు ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి అని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. పట్టణ ప్రజలు సేద తీరడానికి పార్కులు ఎంతగానో అవసరం ఉంటాయి కానీ ఇంతవరకు పట్టణంలో పద్మావతి నగర్ ఒకటి, గాంధీనగర్ పార్క్ ఒకటి తప్ప పెద్ద పార్కులేమీ లేవు అని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. ఉదయాన్నే లేచి వాకింగ్ చేయడానికి కూడా పార్కులు ఏర్పాటు చేయాలి అని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్యతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా పనిచేయడం లేదు అంటే అర్థమవుతుంది ట్రాఫిక్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.గంజాయి కి యువత బానిస అయినారు. గతంలో పట్టణంలోని అంబేద్కర్ కాలనీ సమీపంలో తన కుమారుడు గంజాయి తాగి ఇంటికి రావడంతో చెట్టుకు కట్టేసి కళ్ళల్లో కారం పెట్టి మరి కొట్టినది అంటే గంజాయికి యువత ఎంత బానిస అవుతున్నారు అర్థం చేసుకోవచ్చు, గ్రామాల్లో చాటుమాటుగా ఈ వ్యాపారం జోరుగా సాగుతుంది అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గంజాయిని నిర్మూలించి యువతను రక్షించాలని ఈ సమస్యను పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. సమస్యల తో పట్టణ నియోజకవర్గ ప్రజలు సతమతమవుతున్నారు ఈ సమస్యలను నూతనంగా అత్యధిక మెజార్టీతో ఎన్నికైన పద్మావతి రెడ్డి ఏ విధంగా పరిష్కరిస్తారో వేచి చూడాలి.

గుండ్రా జోజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-పాలకీడు



కామ్రేడ్ గుండ్రా జోజి రెడ్డి రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ ఎం పార్టీ పాలకీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తెలిపారు. గురువారం మండలంలోని గుడిగుంట్ల పాలెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ గుండ్ర జోజి రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ సిపిఎం పార్టీ హుజూర్నగర్ డివిజన్ నాయకునిగా, పాలకీడు మండలంలోని సిపిఎం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి జ్యోతి రెడ్డి అన్నారు. గ్రామంలో శత్రువుల నుండి అనేక నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని పార్టీని కాపాడిన వారిలో ముఖ్యుడని గుర్తు చేశారు.కమ్యూనిస్టులకు గెలుపు ఓటములు సహజమని నిరంతరం ప్రజా సమస్యలపై వాటి పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం కమ్యూనిస్టులు పనిచేస్తారని స్పష్టం చేశారు. జోజి రెడ్డి ఆశయ సాధన అంటే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, పేద ప్రజల బడుగు,బలహీన వర్గాల రైతాంగ వ్యవసాయ కార్మికుల యువజన మహిళల సమస్యలపై వాటి పరిష్కారం కోసం పోరాటమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, సిపిఎం మండల నాయకులు దిద్దకుంట పురుషోత్తం రెడ్డి,తురికొండ వెంకటేశ్వర్లు, గుడ్డేటి నందయ్య, దిద్దకుంట్ల రామిరెడ్డి, సాముల నాగిరెడ్డి, సైదులు, కందుల సుజాత,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



మూడు రోజుల నుండి కురుస్తున్న తుఫాను వల్ల ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు అన్నారం, వెంపటి గ్రామాల్లోని ఐకెపి సెంటర్లను ఆయన సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో శ్రమకోర్చి పండించిన పంట తీరా చేతికొచ్చిన సమయంలో అకాల వర్షాలకు పంట నష్టపోవడం చేత రైతులు తీవ్రమైన నిరాశతో ఉన్నందున వెంటనే కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు బుర్ర శ్రీనివాసు, రైతు సంఘం జిల్లా నాయకుడు పల్లా సుదర్శన్ ,ముత్తయ్య, నరసయ్య, లింగయ్య ,రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దొండపాటి శ్రీనివాస్ రెడ్డికి ఘన నివాళులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



కామ్రేడ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి అకాల మరణానికి చింతిస్తూ ఆయన పార్థివ దేహానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే వాడిని, యువజన విభాగంలో పనిచేశాడని సీపీఐ(ఎం) నాయకుడిగా పాత నేరేడుచర్ల ప్రాంత పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అలాంటి శ్రీనివాస్ రెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జోహార్లు అర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి అరగంటి మీనయ్య గుర్రం.యేసు, శ్రీను కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంకి పంట నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు నిరసన



నవతెలంగాణ-చింతలపాలెం

అకాల వర్షం కి పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మండలం రైతులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల వచ్చిన అకాల వర్షాలకు చింతలపాలెం మండలం లో పంట కు వచ్చిన మిర్చి, ప్రత్తి పంటలు దెబ్బతిన్నాయి. కావున రైతు కి కనీస నష్ట పరిహారం ఇవ్వాలని, రైతులు అందరి సంతకాల సేకరణ త్వరగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు విన్నవించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సీతా రామచంద్రస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ 16 రోజుల పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందికరమైనప్పటికీ రాబోయే కాలం అంతా మంచే జరుగుతుందన్న ఆశావాద దృక్పథం అలవడుతుంది. దాంతో, చేసే పనిపై శ్రద్ధ మరింత పెరుగుతుంది. ఆధ్యాత్మిక చింతనకు వయసుతో మతంతో సంబంధం లేదన్నారు. ఏ వయసువారైనా ఏ మతం వారైనా నిక్షేపంగా వారి ఆచారాలకు అనుగుణంగా దైవధ్యానాన్ని చేసుకోవచ్చు అన్నారు. దైవ ధ్యానంలో మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నారు. అంతేగాని, ఆధ్యాత్మిక చింతనని కేవలం వృద్ధులకు పరిమితం చేయకూడదన్నారు. సాధారణంగా వయసైపోయిన కారణంగా చుట్టుముట్టే అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కోసం ఆధ్యాత్మిక చింతనను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటారన్నారు. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను దైనందిన జీవితంలో భాగముగా చేసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, సర్పంచ్‌లు సైదమ్మ బొబ్బయ్య, నాగేశ్వరరావు,ఎంపీటీసీ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బలుసుపాటి కోటయ్య మరణం తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బలుసుపాటి కోటయ్య మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు అని ఆ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. గురువారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోటయ్య పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సురభి లక్ష్మి, సాదే కోటేశ్వరరావు ,షేక్ కబీర్ దాస్, వెంపటి శీను తదితరులు పాల్గొన్నారు.

ఆలయ గుమ్మం ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలో సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయంలోగురువారం సంప్రదాయ సిద్ధంగా ద్వారగుమ్మ ప్రతిష్ట ను నిర్వహించారు, స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో రాచకొండ రామచంద్రరావు సోదరులు కుటుంబ సభ్యులు 18 గుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో విరాళాల సేకరించి కోదండ రామాలయా నిర్మాణాన్ని చేపట్టారు, ఆలయ నిర్మాణంలో భాగంగా నేడు వేద పండితులచే వేదమంత్రాలతో ద్వార గుమ్మ ప్రతిష్టను చేపట్టారు., ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, స్థానిక ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు. చింతకుంట్ల శీను మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొణతం సీతారాం రెడ్డి, మాశెట్టి సైదయ్య, అమరవరపు భరత్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, జెట్టి వెంకన్న, చిత్తనూరి సత్యనారాయణ, నిమ్మగడ్డ సుబ్బారావు, మహేష్, కుంకు చిన్నయ్య, యర్రంశెట్టి సత్యనారాయణ ,నామ సత్యనారాయణ, గుండా సత్యనారాయణ, బట్టు మధు, కాలం సైదులు , పానుగోటిజంగయ్య, రాసంశెట్టి రాంబాబు, బాలిన సైదులు, మానుకొండ మాధవరెడ్డి ,నారాయణ, పారేపల్లి గాంధీ ,చల్ల ప్రభాకర్ రెడ్డి, ధూళిపాల ధనుంజయ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని గోల్నేపల్లి స్టేజి సమీపంలో గురువారం జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్ ఎం మండలంలోని పల్లెర్ల చెందిన కన్నెబోయిన రాజు తన మోటారు సైకిల్ పై వ్యక్తిగత పనుల నిమిత్తం చౌటుప్పల్ కు పోయి తిరిగి వస్తున్నాడు. వలిగొండకు చెందిన ఎండి సలావుద్దీన్ తన మోటారు సైకిల్ పై వ్యక్తిగత పనులనిమిత్తం వలిగొండ నుండి గోకారం వెళుతుండగా గోల్నేపల్లి, నెమిలకాల్వ స్టేజీల సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 సమాచారం ఇవ్వడంతో వారు కన్నెబోయిన రాజును వలిగొండ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి, సలావుద్దీన్ ను భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజక వర్గంలో 50 వేల మెజారిటీ ఓట్లతో విజయాన్ని సాధించిన, బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇచ్చి బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా గౌరవించాలని మండలంలోని కొలనుపాకకు చెందిన కాంగ్రెస్ మండల నాయకులు బండ వీర మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికైన రాష్ట్ర మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపాశారు. మంత్రి పదవి ఇవ్వడం ద్వారా వెనుకబడిన యాదాద్రి భువనగిరి జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.

8 నుండి సామాజిక తనిఖీలు

నవతెలంగాణ-రామన్నపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో 2022 మే నుండి 2023 మార్చి వరకు జరిగిన పనులపై ఈనెల 8 నుండి సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఏపీఓ పి.వెంకన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8న మునిపంపుల, బోగారం, సర్నేనిగూడెం, రామన్నపేట, ఇస్కిల్ల, శోభనాద్రిపురం, జనంపల్లి, ఉత్తటూరు. 10న సూరారం, పల్లివాడ, 11న నీర్నేముల, బాచుప్పల, సిరిపురం, లక్ష్మాపురం, కక్కిరేణి, కొత్తగూడెం, తుమ్మలగూడెం. 13న వెల్లంకి, బి తుర్కపల్లి, దుబ్బాక, నిధాన్ పల్లి, కొమ్మాయిగూడం, కుంకుడు పాముల గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారు. తుది నివేదికను రూపొందించి ఈనెల 14న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సామాజిక తనిఖీలు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పాల్గొనాలని కోరారు.



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ , ఎంపీపీ

నవతెలంగాణ-చౌటుప్పల్

ఇటీవల మునుగోడు నూతన ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు,ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి హైదరాబాదులో కలిసి గురువారం శాలువాతో సన్మానంచేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు,తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం పార్లమెంటులో కొట్లాడిన నాయకుడిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంచి పేరు ఉందని అన్నారు.భువనగిరి పార్లమెంటులో ఏడుకు ఏడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్న నేత మా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుండు మల్లయ్య గౌడ్,వెలగ రాజశేఖర్ రెడ్డి,అర్థ వెంకట్ రెడ్డి,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో చర్చలు

- పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు
- జోష్‌లో కాంగ్రెస్
- వేచిచూసే ధోరణిలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

2023 అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామాలలో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోయాయి. ఇప్పటివరకు సర్పంచ్ గా పోటీ చేసి గెలుస్తాను అనుకున్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ గెలవడంతో డైలమాలో పడ్డారు.

.యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 421 గ్రామపంచాయతీలకు గాను 3666 వార్డులు ఉన్నాయి. సర్పంచులు వార్డు సభ్యులు పదవి కాలం ఫిబ్రవరి 1 ఒకటితో ముగియనుంది. నూతనంగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు పచ్చ జెండా ఊపితే గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల పోరు మొదలవుతుంది. 421 గ్రామ పంచాయతీలలో 6 లక్షల 45,385 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 3లక్షల 23 వేల 309, పురుషులు మూడు లక్షల ఇరవై రెండు వేల 55 మంది ఉండగా ఇతరులు 21 మంది ఉన్నారు.

రిజర్వేషన్లపై అభ్యర్థులు తర్జనభజన

పంచాయతీ ఎన్నికలలో గత రిజర్వేషన్ లతో ఎన్నికలకు వెళ్తారా, లేదా నూతన చట్టాన్ని తీసుకువస్తారని అభ్యర్థులు తర్జనభజన పడుతున్నారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల సందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యుల రిజర్వేషన్ వివరాలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకున్నట్లు సమాచారం. రిజర్వేషన్లు మొత్తం వివరాలను రెండు నెలల క్రితమే ప్రక్రియ ప్రారంభం కాగా, 2018 గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం వేటికలు నిర్వహిస్తారా లేదా వేచి చూడాల్సిందే.

పంచాయతీ ఎన్నికల నిర్వహణ

2018 గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడుదలగా నిర్వహించారు. మొదటి విడత ఎన్నికలు నిర్వహించిన సిబ్బందిని మూడవ విడుదల ఉపయోగించనున్నారు. ముసాయిదా రూప కల్పనలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు పోలింగ్ అధికారులను నియమించాల్సి ఉంటుంది. గెజిటెడ్ అధికారులను ప్రిసైడింగ్ అధికారులుగా నియమిస్తారు. గెజిటెడ్ అధికారులు సరియైన సిబ్బంది లేకుంటే స్కూల్ అసిస్టెంట్లను నియమించే అవకాశం ఉంది. ప్రతి 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్



అధికారి ఉంటారు. 201 నుంచి 400 మంది ఓటర్ల వరకు ఒక ప్రెసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 మందికి ఒక అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలి. వీరు కాకుండా అత్యవసర పరిస్థితిలో ఎన్నికల నిర్వహణకు 20 శాతం సిబ్బందిని అదనంగా అందుబాటులో ఉంచుతారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో విధులను నిర్వహించిన ఎన్నికల సిబ్బంది పంచాయతీ ఎన్నికల్లో ఉపయోగించుకోనున్నట్లు సమాచారం. ఎన్నికలలో ప్రభుత్వ రంగ సంస్థలు, చట్టబద్ధమైన కార్పొరేషన్లు, పాఠశాలల ఉద్యోగులను పోలింగ్ సిబ్బంది గా నియమించుకోవచ్చని ఎన్నికల కమిషన్ సూచించింది. గ్రామంలో ఎన్ని వార్డులు ఉంటే అన్ని వార్డులకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 650 మంది కంటే ఒక వార్డులో ఓటర్లు ఎక్కువగా ఉంటే రెండవ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.

రచ్చబండ వద్ద రిజర్వేషన్ల చర్చ...

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, గురువారం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి మంత్రులు ప్రమాణ స్వీకారం చేయగా గ్రామాల్లో మాత్రం సర్పంచ్ అభ్యర్థులు, సామాజిక వర్గాల వారీగా విశ్లేషణలు ప్రారంభించారు. 2018 సంవత్సరంలో పోటీ చేసి ఓడిపోయిన వారు, సానుభూతి ఉంటుందని వారు గెలుస్తారని వారికి టిక్కెట్లు ఇవ్వాలని చర్చించుకుంటున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఒకే పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కరు మాత్రమే పోటీ చేశారు. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. సర్పంచ్ గా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు పార్టీ మారడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీ మారినంత మాత్రాన వారికి సంబంధించిన వ్యక్తులు మారి ఎన్నికలలో గెలిపిస్తారా లేదా అని ముఖ్యుల వద్ద ప్రస్తావన తీసుకొస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు మాత్రం ఆసక్తి చూపడం లేదు. గత ఎన్నికలలో ఎక్కువ శాతం అనగా 70 శాతం మంది సర్పంచులు అధికార పార్టీకి చెందినవారు ఉన్నారు. ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు ఎక్కువగా గెలిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలకు బీఫామ్ ఉండ పోయినప్పటికీ ఆయా పార్టీల మద్దతు ఉంటేనే, ఆయా గ్రామాలలో గెలిచే అవకాశం ఉండటంతో పార్టీల మద్దతు కోసం సర్పంచ్ అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు.

వికలాంగురాలు రజినికి ఉద్యోగం ఇవ్వడం పట్ల హర్షం

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ప్రకాశ్, ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ వికలాంగురాలు రజినికి ఉద్యోగం ఇవ్వడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగ ప్రకాశ్, వనం ఉపేందర్, జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజలు వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ వికలాంగుల సంక్షేమ పట్ల ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆసరా పింఛన్ మినహాయించి విద్య వైద్యం,ఉపాధి వంటి మౌలిక అంశాలను వికలాంగులకు దూరం చేసిందని ఆవేదన వ్యక్తం పరిచారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సందర్భంగా వికలాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన మేనే ఫెస్ట్ లోని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. పింఛన్ న్ రూ 6000కు పెంచుతామనే హామీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. విలాంగులపై జరుగుతున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షత అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేసే విధంగా కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలలో భాగంగా మరుగుజ్జు వికలాంగురాలు అయిన రజినికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి ఉద్యోగం రజనీకి అందిస్తూ ముఖ్యమంత్రి సంతకం చేయడం పట్ల హర్షం ప్రకటించారు. రాబోయే కాలంలో వికలాంగుల సంక్షేమం కోసం ఇదే తరహాలో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మదర్ సాహెబ్ ఉర్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆస్థాన హజరత్ సయ్యద్ అహ్మద్ బదియుద్దీన్ పీర్ కుత్బుల్ జిందాషా మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం వైభవంగా జరగనున్నాయి. మదర్సాయబు ఉరుసు దర్గాను రంగులతో అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు గంధం ఊరేగింపు, కాటమయ్య నగర్ లోని మదర్, బీజన మదుకుమార్ ఇంటి నుండి, రామసముద్రం బైపాస్ రోడ్డు లో దర్గా వరకు గంధం ఊరేగింపుకోసం ఏర్పాటు చేస్తున్నారు. నాలుగున్నర గంటలకు దాంబాల్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య, గొంగిడి సునీత, మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి హాజరుకానున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, జనగామ , ఉమ్మడి నల్లగొండ జిల్లా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు ప్రతిఏటా హాజరవుతారు. మదర్ సాహెబ్, బీజాని మధు కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరుకానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సోనియాగాంధీ,రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి చేపట్టిన పదవి ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవానికి గురువారం ఆలేరు మండలం లోని జెడ్పిటిసి, ఎంపీపీ, మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ , ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్, కుడుదుల నగేష్,టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఎంపీపీ, గంధం వల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, కే వెంకటేశ్వరరాజు,పట్టణ అధ్యక్షులు ఎజాజ్,పీఎసీఎస్ డైరెక్టర్ ,కే సాగర్ రెడ్డి, తూర్పు గూడెం, షారాజుపేట సర్పంచులు, వంగాల శ్రీశైలం, బండ పద్మా పర్వతాలు, ఎంపీటీసీలు బత్తుల నరేందర్ రెడ్డి, ఆరె ప్రశాంత్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

రాజుపేట : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల ప్రమాణ స్వీకారోత్సవానికిగురువారంమండల నుండి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షుడు మహేందర్ గౌడ్ , మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల చివరిలోగా ఖరీఫ్ సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల చివరి లోగా ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లుల యజమానులతో సమావేశమై గత ఖరీఫ్ 2022-23 కష్టమ్ మిల్లింగ్ రైస్ పనులకు సంబంధించి లక్ష్యాలు పూర్తి కాని మిల్లర్లను సమీక్షిస్తూ జిల్లాలో 44 మిల్లుల ద్వారా లక్షా 91 వేల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి లక్షా 65 వేల మెట్రిక్ టన్నులు సిఎంఆర్ పూర్తి కావడం జరిగిందని, 84 శాతం లక్ష్యం సాధించడం జరిగిందని, ఈనెల చివరి లోగా వంద శాతం



లక్ష్యాన్ని సాధించాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడుతూ వారం లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు. ఇప్పటివరకు 2 లక్షల 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 20 వేల 800 మంది రైతుల ఖాతాలలో 430 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ కోశాధికారి వెంకటేష్, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

ఆరోపణలపై బొడ్రాయి వద్ద చర్చలకు సిద్ధం

- సర్పంచ్ కొండం అరుణ అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి, ఎడ్ల రాంరెడ్డి మా మీద చేసినటువంటి ఆరోపణలపై గ్రామ నడిబొడ్డున బొడ్రాయి వద్ద చర్చలకు సిద్ధం అని కాచారం సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, అశోక్ రెడ్డి అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్‌లోకి డబ్బులు తీసుకొని పార్టీ మారమని తమ మీద లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎటువంటి వాస్తవాలు నిరూపించకుండా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆరోపణలను నిరూపించాలి లేదంటే మన గ్రామం లోని ప్రజల అందరి సమక్షంలో గ్రామ దేవత దుర్గమ్మ తల్లి గుడి దేవాలయం వద్ద తాడి బట్టలతో ప్రమాణానికి సిద్ధం కావాలని సవాల్ విసిరారు. అదే విధంగా కాచారం గ్రామంలోని అభివృద్ధి కోసమే తాము పార్టీలోకి మారామని తెలిపారు. తాము అభివృధి చేసిన పనులు కూడా గ్రామస్తులకు తెలుసన్నారు. ఎంపీటీసీగా గెలిచి కాచారం గ్రామం లో ఒక అభివృద్ధి పని చేశారా ప్రజలకు చూపించండి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పుట్ట శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, నాయకులు దడిగే సిద్ధులు, సుంచు మల్లయ్య, ఎర్ల బాల్ రెడ్డి, ఇప్ప సుభాష్, కొండం నర్సిరెడ్డి, పోరెడ్డి సిద్ధులు, ఇప్పసోములు, సుంచు శంకరయ్య, మల్లయ్య శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



వీరయ్య గౌడ్‌కు నివాళి

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు రిటైర్డ్ హెడ్ మాస్టర్, బీఆర్ఎస్ నాయకులు దూసరి వీరయ్య గౌడ్ బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. పలువురు నాయకులు వారి అత్యక్రియలకు పాల్గొని నివాళు లర్పించారు.అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, బాల నరసింహ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో బీపీఎం తరుణ్‌ను నిర్బంధించిన పింఛన్‌దారులు, ఉపాధి కూలీలు

- చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్న బాధితులు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం నమిల గ్రామపంచాయతీ బిపిఎం తరుణ్ పంచాయతీ కార్యదర్శి సంపత్ సహకారంతో 30 మందికి పైగా పెన్షన్ దారుల ఉపాధి కూలీల డబ్బులు కాజేయడంతో ఆగ్రహించిన బాధితులు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ విషయాన్ని సంబంధిత ఎంపీడీవో, ఉపాధి హామీ ఎపిఓ, తపాలా శాఖ ఏ.ఎస్.పిలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గంటకు పైగా బిపిఎంను గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించిన అనంతరం ఎంపీవో దినకర్ వచ్చి వివరాలు బాధితుల ద్వారా అడిగి తెలుసుకుని వారు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్నారు. పెన్షన్ దారులకు చిల్లర సాకుతో పూర్తిగా డబ్బులు ఇవ్వకపోవడం ప్రతినెల లబ్ధిదారులను సతాయించడం విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం గతంలో మూడుమార్లు డబ్బులు వాడుకోగా గ్రామ పెద్దల ప్రమేయంతో బిపిఎం డబ్బులు చెల్లించినట్లు తెలిపారు బసంతాపురం గ్రామంలో కూడా బీపీఎం ఉపాధి కూలీల డబ్బులు వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి, బిపిఎం లను సస్పెండ్ చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన గురువారం ఆలేరు పట్టణ శివారులో చోటుచేసుకుంది. ఆలేరు ఎస్సై, జి వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం, రాజన్న సిరిసిల్ల జిల్లా,కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ కొంతకాలంగా హైదరాబాద్ బోడుప్పల లో నివాసం ఉంటున్నాడని తెలిపారు . నవంబర్ 27వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోవడంతో భార్య భాగ్యలక్ష్మి మేడి పెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అదృశ్యం కేసు నమోదయింది. ఆలేరు శివారులోని ట్రిబుల్ ఆర్ రెస్టారెంట్ సమీపంలో చెట్టుకూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎస్సై తెలిపారు.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించామని చెప్పారు. బంధువులకు సమాచారం అందించామన్నారు.



మంత్రి పదవి కేటాయించాలని ఐలయ్యకు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బడుగు బలహీనవర్గాల నాయకులు, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నుండి , అన్ని వర్గాల ప్రజల నుండి ముఖ్యంగా కురుమ సామాజిక వర్గం నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోనే ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం జరిగిందని ప్రజాసంఘాల నాయకులు గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రెండు మంత్రి పదవులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితో కేటాయించారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర మంత్రులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నల్లగొండ శాసనసభ్యులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మరో శాసనసభ్యుడు ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి పదవులకు ప్రమాణస్వీకారం చేయడంతో , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి లభించినట్లయితే ,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెనుకబడిన ఆలేరు ప్రాంతానికి తగిన ప్రాధాన్యత కల్పించినట్లు అవుతుందని, అభివృద్ధి సంక్షేమ పనులు వేగవంతంగా జరుగుతాయని చర్చించుకుంటున్నారు. దళిత, బహుజనల దీవెనతో ఐలయ్యకు పెద్ద ఎత్తున మెజార్టీ ఓట్లు వచ్చాయని చెబుతున్నారు. వీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే యాదాద్రి భువనగిరి జిల్లా తో పాటు ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని బీసీ సామాజిక వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధికి స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి శాసనసభ ఎన్నికలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఐలయ్యకు మంత్రి పదవి ఇస్తే మరింత సేవ చేస్తాడని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని కోరుతూ పోస్టులు చెక్కర్లు కొడుతున్నాయి.



మాదిగ జేఏసీ పట్టణ అధ్యక్షులుగారమేష్ నియామకం



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల పరిధిలోని లక్ష్మీదేవిగుడానికి చెందన జీడిమడ్ల రమేష్ ను గురువారం తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిరుమర్తి రవి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గ మాదిగ జేఏసీ ఇన్చార్జి మేడిచంద్రస్వామి ఆధ్వర్యంలో మునుగోడు పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమాహానికి సహకరించిన మాదిగ జేఏసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్గ జేఏసీ జిల్లా కార్యదర్శి దండు పరుశురాం పందుల సురేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డులు 2023 కోసం అర్హులైన దివ్యాంగుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు ఐసిడిఎస్ పిడి. కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉత్తమ ఉద్యోగి,ఉత్తమ స్వయం ఉద్యోగి,ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడా వ్యక్తి, సంస్థ, ఉత్తమ యజమాని, ప్రభుత్వ శాఖలలో దివ్యాంగుల కోసం ఉత్తమంగా అందుబాటులో ఉండే విభాగంలో సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ దివ్యాంగుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



ఇక పంచాయతీ సమరం

- జనవరిలో ఎన్నికల నిర్వహణకు కసరత్తు
- 1 ఫిబ్రవరి 2024తో ముగియనున్న పదవీ కాలం
- పోలింగ్ కేంద్రాలు, సిబ్బందిని గుర్తించాలని ఆదేశం
- కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల్ కమిషన్ సర్క్యులర్ జారీ
- రిజర్వేషన్లు, వార్డులు కేటాయించాలని సూచన

సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఇక గ్రామ పంచాయతీల సమరం ప్రారంభం కానుంది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతుంది. వచ్చే 2024 ఫిబ్రవరి 1తో పాత సర్పంచుల పదవీకాలం ముగిస్తుంది. ఆ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పదవి కాలం గడువుకు మూడు నెలల ముందుగానే పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించింది. ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని ఆయా జిల్లా కలెక్టర్లకు సర్క్యులర్ ను జారీ చేశారు. జనవరిలో ఎన్నికలు పూర్తిచేయాలని ఫిబ్రవరిలో కొత్త పాలక వర్గం కొలువు తీరాలని సూచించింది. దీనికి గాను అవసరమైన సిబ్బందిని, వార్డులను, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని ఆదేశించింది. గ్రామపంచాయతీలు, వార్డుల వారిగా రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ లోని 42 (2) ప్రకారం అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని ఈ నెల 4న ఎన్నికల కమిషన్ సర్క్యులర్ను జారీ చేసింది. దీంతో జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వారి సూచన మేరకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 30 నాటికి పూర్తి చేయాలని ఎన్నికల అధికారులు ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు అనుమతిస్తుందో లేదో చూడాలి.



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామ పంచాయతీల వారీగా రిజర్వేషన్లు కేటాయించేందుకు మండలాన్ని పరిధిలోకి తీసుకొని ఆయా సామాజిక వర్గాల కు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు కేటాయించనున్నారు. గ్రామ పంచాయతీలను పరిధిలోకి తీసుకొని ఆ గ్రామంలో ఉన్న వార్డుల సంఖ్య ఆధారంగా వార్డు రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ప్రధానంగా ఆయా సామాజిక వర్గాల జనాభా ఆధారంగా రిజర్వేషన్ నిర్ణయించి దాని ప్రకారం ఎన్నికలు జరుపనున్నారు.

వార్డులో 650 ఓట్లు దాటితే రెండు పోలింగ్ కేంద్రాలు..

గ్రామపంచాయతీలో కేటాయించిన వార్డుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్క వార్డులో 200 ఓట్లు వరకు,201 నుంచి 400 ఓట్లు వరకు, 401 నుంచి 600 ఓట్లను పోలింగ్ కేంద్రాల బలంగా గుర్తించాలని సూచించారు. ఒక్కొక్క వార్డు ఒక్కొక్క నియోజకవర్గంగా చూడనున్నారు. వార్డులో 650 ఓట్లు దాటితే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రెండు వందల ఓట్లున్న ఒక పోలింగ్ కేంద్రానికి ఒక ప్రెసిడెంట్ తో పాటు ఒక పోలింగ్ అధికారి అదే 400 ఓట్లు ఉంటే ప్రెసిడెంట్ అధికారితో పాటు ఇద్దరు పోలింగ్ అధికారులు 600 ఓట్లు ఉంటే ఒక ప్రొసీడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులు నియమించాలని ఎన్నికల సంఘం సూచిస్తుంది.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,740 పంచాయతీలు..

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 1740 గ్రామపంచాయతీలు, 15,328 వార్డులు ఉన్నాయి. ఇందులో నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, 7340 వార్డులు, సూర్యాపేట జిల్లాలో 475, గ్రామ పంచాయతీలు, 4322 వార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు,3666 వార్డులు ఉన్నాయి. దీనికి జిల్లా వారిగా యూనిట్ తీసుకుని మూడు దఫాలలో ఎన్నికలు జరపనున్నారు. ఆయా గ్రామ పంచాయతీలో వార్డులో 50% మహిళలకు రిజర్వేషన్ అమలు చేయనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆయా మండల కేంద్రాలు మేజర్ గ్రామపంచాయతీలుగా ఉన్నాయి. 5000 పై జనాభా కలిగిన మండల కేంద్రాలను నగరపాలక గ్రామలుగా ఎన్నికలు జరుపనున్నారు.



హామీలన్నీ అమలు చేయాలి: కందాల ప్రమీళ

నవతెలంగాణ-కేతపల్లి

తెలంగాణ రాష్ట్రంలో రెండవ నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. గురువారం కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఐఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రాష్ట్రంలో ఈరోజు కొలువుతీరినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్తు మారయ్య, రైతు సంఘం నాయకులు కోట లింగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు లకపాక రాజు, చౌగోని నాగయ్య, గుండగాని శ్రీను, వంగూరి వెంకన్న, ఊర ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రగతి భవన్ పేరు మార్చడం శుభపరిణామం



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రగతి భవన్ ను మహత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మార్చడం శుభపరిణామమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బీసీల తరపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బీసీలందరు హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న యావత్ బీసీల యొక్క అభివృద్ధికి వారి యొక్క సమస్యల పరిష్కారానికి మహాత్మా జ్యోతి భాపూలే ప్రజా భవన్ వేదిక కావాలని లింగంగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) నల్లగొండ నందు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ లో 55 శాతం మార్కులు ఉన్న వారు, యస్సి, యస్టి వారికి పీజి లో 50 శాతం మార్కులు కలిగి ఉండి నెట్, సెట్, పిహెచ్డి తోపాటు బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 11వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 12వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.

క్యాబినెట్‌లో బ్రాహ్మణ వెల్లంలకు స్థానం

మండల వాసి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రెండోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం

హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ కొలువుదీరిన తెలంగాణ రెండవ రాష్ట్ర ప్రభుత్వం లో మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల వాసి అయినా నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కి క్యాబినెట్లో స్థానం దక్కింది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా కొలువుదీరిన క్యాబినెట్లో ఐటీ మంత్రి శాఖగా మొదటిసారి మంత్రి పదవి చేపట్టి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేశారు. తిరిగి 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ ఎమ్మెల్యేగా గెలుపొంది గురువారం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో మున్సిపల్ శాఖ, ఐటీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1999 సంవత్సరంలో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎంపికై వరుసగా మూడుసార్లు నల్లగొండ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అదే సంవత్సరంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా విజయం సాధించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు సైతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎంపీగా మునుగోడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా గెలుపొందారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్ర రాజకీయాల్లో బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి ప్రత్యేక త సంతరించుకుంది.ఈ గ్రామ వాసి చిరుమర్తి లింగయ్య 2009 నుండి 2014 వరకు నకిరేకల్ ఎమ్మెల్యేగా 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. ఒకే గ్రామం నుండి ముగ్గురు ప్రజాప్రతినిధులు రాష్ట్ర రాజకీయాల్లో ఒకే గ్రామానికి చెందినవారు ఉండడం హర్షణయం. మంత్రిగా నియామకంపైహర్షం వ్యక్తం చేస్తున్నా మండల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కొలుదీరిన క్యాబినెట్లో మండలానికి చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల బ్రాహ్మణ వెల్లంల గ్రామ ప్రజలు మండల వాసులు గురువారం బాణాసంచా కాల్చి మిఠాయి పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.



సంతాపం తెలిపిన జిట్ట నగేష్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల విలేఖరి, కవి మిర్యాల ప్రకాష్ తల్లి వజ్రమ్మ అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య సంతాపం తెలిపారు.గురువారం ఆమె మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వజ్రమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రవీందర్



నవతెలంగాణ-నకిరేకల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టెలికం అడ్వైజరి సభ్యులు ఇటికాల చిరంజీవి, నాయకులు యం.డి యూసుఫ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి



డీడబ్లుఓ కృష్ణవేణి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని డీడబ్లువో కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్‌లో మహిళలకు పోషకాహారం, సాధికారతపై, లింగ నిర్ధారణ, భ్రూణహత్యలు వంటి వాటిపై ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. బాల్య వివాహాలను ఎవరైనా జరిపిస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. లింగ నిష్పత్తి పెరుగుదలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. బాలికలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడి కేంద్రంలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి ఆహారంగా తీసుకున్నట్లయితే రక్త హీనత నుంచి బయటపడవచ్చని అన్నారు. కార్యక్రమంలో సీడీపీవో మమత, డీహెచ్ఈడబ్లు సునీత, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, పద్మ, సుశీల, జ్యోతి, డీపీఏ సైదమ్మ, సిబ్బంది కవిత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పదవికి రాజీనామా

నవతెలంగాణ-చండూరు

స్థానిక గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్గా ఉన్న తేలుకుంట రాజకుమారి చంద్రశేఖర్ తన పదవికి గురువారం రాజీనామా చేసి గ్రంథాలయ పాలకుడు యుగంధర్‌కు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతోటి తన వంతుగా గ్రంథాల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.



టైపిస్ట్, కాపియిస్ట్ పోస్టులకు 10న ఆన్‌లైన్ పరీక్ష

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణరాష్ట్ర హైకోర్ట్ సర్వీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు, తెలంగాణ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్ క్రింద టైపిస్ట్, కాపియిస్ట్ పోస్టులకు కేంద్రీకృత, ఆన్‌లైన్ డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా భర్తీ చేయుటకు ఆన్లైన్ కంప్యూటర్ ఆధారిత నైపుణ్య పరీక్షను ఈ నెల 10వ తేదీన మూడు షిఫ్టలలో డెసిబుల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ ఎస్బిఆర్ స్కూల్, నేతాజీ నగర్, రామ గిరి, నల్గొండలో పునర్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం ప్రమాణస్వీకారానికి బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవానికి గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వెళ్లారు. కలిసి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు, గాదగోని కొండయ్య తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో పాము హల్‌చల్

నవతెలంగాణ-నార్కట్ పల్లి

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓ పాము హల్చల్ చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. తహసీల్దార్ కార్యాలయంలో చెట్లు చేమలు ఎక్కువగా ఉండడంతో ఆ చెట్ల నుంచి కార్యాలయంలో ఉన్న మంచినీటి కులాయిలో దూరింది. కార్యాలయానికి వచ్చిన వారు భయభ్రాంతులకు గురుసుకోవడంతో కార్యాలయ సిబ్బంది తేరుకుని ఆపామును కర్రతో కొట్టి చంపేశారు. దీంతో అధికారులు కార్యాలయంలో కూర్చున్న లబ్ధిదారులు ఊపిరి పీల్చుకున్నారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నీ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పెద్ద అంబర్పేట్ 1వ వార్డ్ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్, ఎల్లారెడ్డి గూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి లు బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లందుల లింగస్వామి(కిట్టు), పల్లె నరేందర్ రెడ్డి, మేడి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగె స్వామి, మేడి నవీన్, అంతటి స్వామి, చాడ రాజు రెడ్డి, బొప్పని జానీ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ రీజియన్
శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో గురువారం హైదరాబాదులో మండలంలోని తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బోకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఎ. కలిసిన వారిలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, లగ్గాని మురళి, సీనియర్ నాయకులు గూండా సంజీవరెడ్డి, గజరాజుల ఉపేందర్, తాండ నర్సింహులు, గజరాజుల బుచ్చిరాములు ఉన్నారు

రైతులకు అందని మదర్‌డెయిరీ పాల బిల్లు

నవతెలంగాణ-రాజాపేట

మదర్ డైరీ పరిధిలోని పాల సేకరణ రైతులకు చెల్లింపు ధర తగ్గించడంతోపాటు 15 రోజులకోసారి ఇవ్వాల్సిన పాడి రైతుల బిల్లులు 45 రోజులు కావస్తున్న ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని పాడి రైతులు తమ బాధని వ్యక్తం చేశారు. గత ఐదు ఆరు నెలల నుంచి ఇది విధానాల కొనసాగుతుందని ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. సంఘంలో ఉన్న అడ్వాన్సులను బట్టి బిల్లులు వేస్తున్నారని రైతులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

2024 ఎన్నికల సంవత్సరం

- గ్రామ పంచాయతీ ఎన్నికలకు కసరత్తు
- ఫిబ్రవరి 1తో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం
- 30లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు
- జిల్లాలో గ్రామ పంచాయతీలు 421 మూడు దశల్లో ఎన్నికలు
- ఓటర్ల శాతం పెరిగే అవకాశం


నవతెలంగాణ-భువనగిరి

2024 ఎన్నికల సంవత్సరంగా మారింది. సర్పంచులు, ఎంపీటీసీల, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే కరసత్తు ప్రారంభించారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో గ్రామ పంచాయతీలు 421, వార్డులు 3668 పోలింగ్ కేంద్రాలు 3666, మొత్తం ఓటర్లు 6,45,384, మహిళలు 3,23,309.పురుషులు 3.22,055 వీరితోపాటు ట్రాన్స్ జెండర్సను ప్రత్యేకమైన ఓటర్లుగా నమోదు చేయనున్నారు. పల్లెపోరుకు తెరలేవనుంది. వచ్చే ఏడాది జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నిక లు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్య ు ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఈనెల 30లోపు పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 421 గ్రామ పం చాయతీలు, 3,668 వార్డులు ఉన్నాయి. పాలకవర్గాల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగియనుంది. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు జండా ఊపనున్నది. ఓటర్ల సంఖ్య వార్డుల సంఖ్య పెరిగినున్నది. గ్రామపంచాయతీ ఎన్నికల తదనంతరం ఈ సంవత్సరం ఎంపీటీసీలు జడ్పిటిసిలు మున్సిపల్ ఎన్నికలకు నగరా ఉంది.

రిజర్వేషన్ ప్రక్రియ?

2019లో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలను పం చాయతీ కార్యదర్శుల ద్వారా రాష్ట్ర ఎన్నికల సం ఘం తీసుకుంది. రిజర్వేషన్లు మొత్తం వివరాలను రెండు నెలల క్రితమే గ్రామాల వారీగా తీసుకు న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువ చ్చిన 2018 గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేక నూతన ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహిస్తుందేమో అని ఆలోచనలు ఉన్నాయి.



సిబ్బంది..

మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణకు గాను రెండు విడుతల కోసం సిబ్బందిని నియమించాలి. మొదటి దశలో పాల్గొన్న సిబ్బంది మూడవ విడతలో పాల్గొంటారు. ముసాయిదా రూపకల్పనలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులను నియమించాల్సి ఉంటుంది. సాధ్యమైనంత వరకు గెజిటెడ్ అధికారులను ప్రిసైడింగ్ అధికారులుగా నియమించాలి. ఒక వేల సరిపోను గెజిటెడ్ అధికారులు లేకపోతే స్కూల్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరింది. ఇందులో భాగంగా ప్రతి 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి, 201 నుంచి 400 మంది ఓటర్ల వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 మందికి ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలి. అత్యవర పరిస్థితిలో అవసరాల కోసం 20 శాతం సిబ్బందిని ఆదనంగా అందుబాటులో ఉంచుకోవాలి. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో విధులను నిర్వహించిన ఎన్నికల సిబ్బందిని పంచాయతీ ఎన్నికల్లో ఉపయోగించుకోనున్నారు. ఇందులో ప్రభుత్వ రంగసంస్థలు, చట్టబద్ధమైన కార్పొరేషన్లు, ఎయిడెడ్ పాఠశాలల ఉద్యోగులను పోలింగ్ సిబ్బందిగా నియమించుకోవచ్చని ఎన్నికల కమిషన్ సూచించింది. అదే విధంగా గ్రామ పం చాయతీలో ఒక్కో వార్డును ఒక్కో నియోజకవర్గం గా గుర్తించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఒక వార్డులో 650 మంది ఓటర్లు ఉంటే రెండవ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. 50శాతంపైగా ఉన్న వికలాంగులకు నడవలేని వృద్ధులకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి ఇంటి వద్దకే ఓటింగ్ చేసేటట్లు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో నిర్వహించారు. అదే మాదిరిగా ఈ ఎన్నికల్లో నిర్వహించనున్నట్లు సమాచారము.

సిద్ధమవుతున్న ఆశావహులు

గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఆశావహులు ఉరకలు వేస్తున్నారు. మొన్నటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్య ర్థుల తరపున గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహించిన గ్రామ స్థాయి క్యాడర్.. స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిసారించింది. జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొం దడంతో ఆ పార్టీ శ్రేణులు సర్పంచ్లు, వార్డు సభ్యులుగా పోటీ చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సైతం సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. పలు గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేస్తానని ఇప్పటికే తమ వాట్సాప్ ద్వారా వైరల్ ప్రచారం ప్రారంభించారు.

గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-రాజాపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్రస్థాయి క్రీడలు (బాలురు) రేపటినుండి 09 తేదీ నుండి 12 వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల రాజాపేట నందు నిర్వహిస్తుండగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ చార్యులు తెలిపారు . గురువారం మీడియాకు వివరాలు చెప్పారు ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్లకు సంబంధించిన 1171 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్, చెస్ క్రీడలలో నిర్వహింపబడుతయాన్నారు .ఈ క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేయబడినవని యాదాద్రి రీజన్ ఆర్ సి ఓ, క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఎస్ .రజిని ఒక ప్రకటనలో తెలిపారు.

నిరుపేద కుటుంబంలో వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ(8వ వార్డు)లో నిరుపేద కుటుంబానికి చెందిన సంగిశెట్టి లలిత- నర్సింహులుల కుమార్తె వివాహానికి పల్లె శ్రీనివాస్ గౌడ్ పుస్తె మట్టెలు బహుకరించారు. పల్లె శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి బాలరాజ్, వెంగల్ దాస్ యాదగిరి, వెంకటేశం, బల్ల రాజు, చెడిదీప్ప లక్ష్మణ్, మంగళిపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

దైవ సాక్షిగా... ఉత్తమ్, కోమటిరెడ్డిలు మంత్రులుగా ప్రమాణం

- హోం మంత్రిగా ఉత్తమ్, మున్సిపల్ శాఖకు కోమటిరెడ్డి
- జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం
- స్పీకర్ నియామకం తర్వాత మరొకరికి అవకాశం

నవతెలంగాణ- మిర్యాలగూడ





ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవులు దక్కాయి. చివరి వరకు సీఎం పదవి కోసం పోటీ పడిన హుజూర్నగర్ ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డి ఆ పార్టీ అగ్ర నేతల బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న హోం మంత్రి పదవిని ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇచ్చారు. మరో సీనియర్ నేత అయిన నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మున్సిపల్ శాఖ కేటాయించారు. వీరిద్దరూ గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం గా బట్టి విక్రమార్క మరో 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు ఇందులో ఇద్దరైనా ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు ఉన్నారు. ప్రభుత్వంలో ప్రధాన శాఖలైన హెూం మంత్రి మున్సిపల్ శాఖలను జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నాయకులకు అప్పగించడంతో జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల్లో ఆనందం నెలకొంది. కాగా ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటికే 7 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలపొందారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా ఇప్పుడు మళ్ళీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీళ్ళిద్దరూ ప్రస్తుతం నల్గొండ, భువనగిరి ఎంపీలుగా ఉన్నారు. వీరిద్దరూ ఎంపీ పదవులకు గురువారం రాజీనామా చేశారు రాజీనామా లేఖలను లోక్సభ కార్యదర్శి పంపారు.

20న భూదాన్ పోచంపల్లికి రాష్ట్రపతి రాక

నవతెలంగాణ-భూన్‌పోచంపల్లి



చేనేత స్థితిగతులను అధ్యయనంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 20న పోచంపల్లికి రానున్నారు. హైదరాబాద్‌కు శీతాకాలపు విడిదికి18 వ తారీకు చేరుకొని 25 వరకు హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ పోచంపల్లి ఉదయం11.10 నిమిషాలకు చేరుకొని మధ్యాహ్నం 12 గంటల పది నిమిషాల వరకు పోచంపల్లి ఇక్కత్ చేనేత యువర్స్ స్వయంగా వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకోనున్నారు. చేనేత యువర్స్ సుమారు 400 నుండి 500 మంది హాజరుకానున్నారు . పదిమందితో చేనేత యువర్స్‌తో స్వయంగా మాట్లాడి తెలుసుకోనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 16 మందిని పద్మశ్రీ నేషనల్ అవార్డులలో ఎంపిక చేసి ఢిల్లీకి పంపడం జరిగింది. ఇందులో ఐదు లేదా పదిమందిని ఎంపిక చేయనున్నారు. హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ తెలంగాణ ప్రొడక్షన్ పదిబింబించే విధంగా చేనేత వస్త్రాలను ఏర్పాటు చేయనున్నారు. నాలుగు మొగ్గలపై చేనేత వస్త్రాలను తయారు చేసే విధానం ఏర్పాటు చేయనున్నారు. చేనేత వస్త్రాలను కార్మికుల స్థితిగతులను వారి చేనేత కళా నైపుణ్యాన్ని తిలకరించనున్నారు. ముత్యం, గొల్లభామ , గద్వాల పుట్టపాక, పోచంపల్లి చేనేత వస్త్రాల స్టాలును ఏర్పాటు చేయనున్నారు. గురువారం ఏర్పట్లను అధికారులు పరిశీలించారు. పరిశీలించిన వారిలో భాస్కరరావు, హ్యాండ్లూమ్ ఏడివిద్యాసాగర్, ఎమ్మార్వో , వీరా బాయ్ ఆర్ ఐ వెంకట్ రెడ్డి, టై అండ్ డై అధ్యక్ష కార్యదర్శులు తడక రమేష్, భరత లవకుమార్, చేనేత నాయకులు ఏన్నం శివకుమార్, పాలాది యాదగిరి ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరడంతో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ నుండి చేరికల పర్వం మొదలైంది. మండల పరిధిలోని బండరామారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మి కృష్ణమూర్తి, జిల్లా నాయకులు రేగటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేరింతల కొడుతూ మహిళల కోలాటాలతో ర్యాలీగ భారీగా తరలి వెళ్లారు. 15 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల్లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొత్త జోష్ కనిపించింది. ఈ కార్యక్రమంలో పోడేటి యాదగిరి, ఆకారపు వెంకన్న, రమేష్, సురేందర్, రవీందర్, కిరణ్, నిమ్మల శేఖర్, నరసింహచారి,ఆకారపు మనిచెంద్, కోరుకొప్పుల నరేష్, పెండెం చంద్రశేఖర్, నాగరాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు తరలి వెళ్లారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్తప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! మాక్లయింటు అయిన M/s స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యాపేట బ్రాంచి గారి సూచనల మేరకు ఈ బహిరంగ ప్రకటన ఇవ్వనైనది.

మా క్లయింట్ అయిన M/s స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట బ్రాంచి గారిని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణము ప్రస్తుత నివాసము సూర్యాపేట పట్టణము మరియు సూర్యాపేట జిల్లా కాపురస్తురాలు మేడిపల్లి అనిత గారు హౌసింగ్ లోన్ గురించి పై బ్యాంకు వారిని సంప్రదించగా ఈక్రింది షెడ్యూలులోని లింక్ డాక్యుమెంటు (దస్తావేజు) పోటోకాపీలు (జిరాక్స్) తీయించుకొని కొత్తబస్టాండు సూర్యాపేట నుండి మా ఇంటికి ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దాస్తావేజు నెం: 1712/1985 గలది పోయినది అని తెల్పినారు.

శ్రీ మేడిపల్లి అనిత గారి లింక్ దస్తావేజు అయిన 1712/1985 గల దస్తావేజును ఎటువంటి ప్రభుత్వరంగ బ్యాంకులో గాని, ప్రయివేటురంగ బ్యాంకులో గాని, ఇతర వ్యక్తుల ద్వారా గాని తనఖా పెట్టలేదు. మరియు సదరు దస్తావేజుపై ఎటువంటి సివిల్ కేసులుగాని లేవు అని తెల్పినారు.

కావున ఈప్రకటనలో తెల్పిన షెడ్యూలు భూమి దస్తావేజు నెం: 1712/1985 లపై ఏదైన క్లయిముగాని ఇతర లావాదేవీలు ఎవ్వరికైనను సంబంధమువున్నచో ఈప్రకటన వెలువడిన (3) రోజులలో తెలియజేయగలరు లేనియెడల తదుపరి అభ్యంతరములు తెలిపినను చెల్లనేరవు మరియు రుణము మంజూరు చేయుటకు ముందుకు సాగిపోగలము

షెడ్యూలు ఆస్తి వివరములు:

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట పరిధిలోగల బేచిరాగ్ మాదవరం రెవిన్యూ గ్రామ శివారులోని సర్వే నెంబరు 293 గల దాని విస్తీర్ణము 167 చదరపు గజములు సరియగు 139.63 చ॥మీటరు గల స్థలము దీనికి హద్దులు: **తూర్పు:** గాలి నర్సయ్య గారి భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరము:** సంకేపల్లి నర్సింహారెడ్డి గారి భూమి, **దక్షిణము:** కుకుదాల లక్ష్మి గారి స్థలము

M.ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72, MRO Office Road,
Suryapet.Cell:9848198660.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Bhuram Sunitha, W/o Bhuram Nagaraju, aged about 40 years, Occ: Business, R/o H.No. 8-7-92/1/90, Sri Laxmi Narsimha Puram Colony, Hasthinapuram, Karmanghat, Saroornagar Mandal, Range Reddy District, Telangana State,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct.No. 13464/2023 dated 25-08-2023, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **Smt. Bhuram Sunitha, W/o Bhuram Nagaraju,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

Schedule of the property

All that the Piece and Parcel of Portion of the Portion of the Shop bearing Municipal Door No. 5-4-54/1/4, Shop No. 16, on Plot No. 16, in Ward No. 5, Block No. 4, inside Residential Zone, Comprising Total area 22.22 SqYds or its equivalent to 18.87 Sq.Mtrs Having Plinth area of 180.0 Sft, with RCC Roof, situated at Rastrapathi Road, Mission Compound Area, Nalgonda Town, Nalgonda Municipality, Nalgonda District, Telangana State and Bounded as follows:
NORTH : Plot No.15 **SOUTH** : Girls' Junior College **EAST** : PABC Land **WEST** : Rashtrapathi Road.

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. K. Shambu, S/o Kamble Uttam, aged about 33 years, Occ: Business, R/o H.No. 7-53, Indira Nagar, Ghatkesar, Boduppal, Medchal-Malkajgiri District, Telangana State,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Sale Deed Doct.No. 20313/2023 dated 14-11-2023, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **Sri. K. Shambu, S/o Kamble Uttam,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.
Hence the notice.

Schedule of the property

All that the Part and Parcel of the Open Land admeasuring 305 SqYds or its equivalent to 255.01 Sq.Mtrs, in SY.No 181/EE/1, situated at Narsapur Village, Rajapet Mandal, Yadadri-Bhongir District, Telangana State, and Bounded as follows:
NORTH : 30'0 Wide Road **SOUTH** : House of Neela Balaiah **EAST** : 25'0 Wide Road **WEST** : House of Neela Mallesh

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 01 OF 2020
IN
O.S.NO.02 OF 2020

BETWEEN:
Garlapati Bhaskar ....Petitioner/Plaintiff
AND
Garlapati Prakasham and others ....Respondents/Defendants

NOTICE

To
1. Garlapati Prakasham, S/o. Late Anthaiah, R/o. H.No.2-2-135, Kummariwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District, Rep by his GPA Holder namely Garlapati Prashanth, S/o.Prakasham, R/o.H.NO.2-2-135, Kummariwada. Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District (As per Regd GPA Doc.No. 27/IV/2009, dated 18-12-2009 SRO-Bhongir)
8.Garlapati Prashanth, S/o.Prakasham, H.NO.2-2-135, Kummariwada. Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
9.Gantepaka Jangaiah, S/o. Achaiah, R/o. H.No.1-1-207, Sriram Nagar Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
14.Yelumulla Bhaskar, S/o. Mallaiah, R/o. H.No.1-2-220, Tago re Road,Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
15.Kancharla Jayamma, W/o. Jagan, R/o H.No.1-5-276, Chennappagalli,Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
16.Ragula Upendra, W/o. Lingamaiah, R/o. H.No.1-5-296, Santhosh Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
17.Ragula Rajamani, W/o. Mallaiah, R/o. H.No.1-5-296, Santh osh Nagar, Bhongir Town and Man dal, Yadadri-Bhuvanagiri District.
18. Pothala Chandra Mohan, S/o. Late Narayana, R/o. H.No.1-5-506, Hanumanwada,Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
19. Pokala Yadagiri, S/o. Chennaiah, aged R/o. H.No.1-174/2, Valigonda Village and Mandal,Yadadri-Bhuvanagiri District.
20. Penta Mallesh, S/o. Satyanarayana, R/o. H.No.3-6-121, Bharath Nagar, Bhongir town and Mandal, Yadadri-Bhuvanagiri District.
22. Kadakanchi Nagamani, W/o. Mallesh, R/o. H.No.1-5-505, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
23. Konne Kistalah, S/o. Late Somaiah, R/o. H.No.1-6-338, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
24. Jangiti Ravinder, S/o. Isthari, R/o. H.No.1-5-415, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
25. Kushangala Satyanarayana, S/o. Mallaiah, R/o. H.No.1-6-191, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
26. Narala Mallesh, S/o. Yettaiah, R/o. H.No.1-5-405, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
27. Kukkadevu Padmavathi, W/o. Venkatesham, R/o. H.No.1-6-338, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
28. Bantu (Avula) Balaiah, S/o. Narsimha, R/o. H.No.10-9, Midhiraj Colony, Rajapet Village and Mandal, Yadadri-Bhuvanagiri District.
29. Mote Laxmi, W/o. Krishna, R/o. H.No.1-5-178/1, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
30. G. Venkat Ramana, S/o. Late Srihari, R/o. H.No.1-6-487, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
31. Gantepaka Haribabu, S/o. Achaiah, R/o. H.No.1-1-207, Sriram Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
32. Mote Ravinder, S/o.Satyanarayana, R/o. H.No.1-5-484/1, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
34. Kanukurthi Kavitha, W/o. Kumar, R/o. H.No.1-6-337/3, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.

That the above case is posted 23-01-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 23-01-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO.02 OF 2020

BETWEEN:
Garlapati Bhaskar ....Plaintiff
AND
Garlapati Prakasham and others ....Defendants

NOTICE

To
1. Garlapati Prakasham, S/o. Late Anthaiah, R/o. H.No.2-2-135, Kummariwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District, Rep by his GPA Holder namely Garlapati Prashanth, S/o. Prakasham, R/o.H.NO.2-2-135, Kummariwada. Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District (As per Regd GPA Doc.No. 27/IV/2009, dated 18-12-2009 SRO-Bhongir)
8. Garlapati Prashanth, S/o. Prakasham, H.NO.2-2-135, Kummariwada. Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
9. Gantepaka Jangaiah, S/o. Achaiah, R/o. H.No.1-1-207, Sriram Nagar Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
14. Yelumulla Bhaskar, S/o. Mallaiah, R/o. H.No.1-2-220, Tagore Road, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
15. Kancharla Jayamma, W/o. Jagan, R/o H.No.1-5-276, Chennappagalli,Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
16. Ragula Upendra, W/o. Lingamaiah, R/o. H.No.1-5-296, Santhosh Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
17. Ragula Rajamani, W/o. Mallaiah, R/o. H.No.1-5-296, Santhosh Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
18. Pothala Chandra Mohan, S/o. Late Narayana, R/o. H.No.1-5-506, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
19. Pokala Yadagiri, S/o. Chennaiah, aged R/o. H.No.1-174/2, Valigonda Village and Mandal,Yadadri-Bhuvanagiri District.
20. Penta Mallesh, S/o. Satyanarayana, R/o. H.No.3-6-121, Bharath Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
22. Kadakanchi Nagamani, W/o. Mallesh, R/o. H.No.1-5-505, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
23. Konne Kistaiah, S/o. Late Somaiah, R/o. H.No.1-6-338, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
24. Jangiti Ravinder, S/o. Isthari, R/o. H.No.1-5-415, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
25. Kushangala Satyanarayana, S/o. Mallaiah, R/o. H.No.1-6-191, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
26. Narala Mallesh, S/o. Yettaiah, R/o. H.No.1-5-405, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
27. Kukkadevu Padmavathi, W/o. Venkatesham, R/o. H.No.1-6-338, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
28. Bantu (Avula) Balaiah, S/o. Narsimha, R/o. H.No.10-9, Midhiraj Colony, Rajapet Village and Mandal, Yadadri-Bhuvanagiri District.
29. Mote Laxmi, W/o. Krishna, R/o. H.No.1-5-178/1, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
30. G. Venkat Ramana, S/o. Late Srihari, R/o. H.No.1-6-487, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
31. Gantepaka Haribabu, S/o. Achaiah, R/o. H.No.1-1-207, Sriram Nagar, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
32. Mote Ravinder, S/o.Satyanarayana, R/o. H.No.1-5-484/1, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.
34. Kanukurthi Kavitha, W/o. Kumar, R/o. H.No.1-6-337/3, Hanumanwada, Bhongir Town and Mandal, Yadadri-Bhuvanagiri District.

That the above case is posted 23-01-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 23-01-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.